## పెళ్ళీ - ప్రాణం

ఒక్క కలయికతోనే సిగ్గుదొంతరలను చిలిపిగా వెదజల్లావెందుకని?
చిన్న సంబరంతోనే నూకలగూడెం నుంచి
న్యూయార్క్ నగరం దాకా వచ్చావెందుకు?
అంబా అని పిలిచే గేదెనొదలి, సాదెనొదలి,
కూత వేసి గుడ్లు పెట్టే కోడి నొదలి, కోడి గూడు నొదలి,
పాలిచ్చే పాడి ఆవు నొదలి, ఆవుసావడొదిలి,
పెద్దమ్మ నొదిలి, ప్రేమ ముద్దమ్మ నొదలి,
కూరగాయలబ్బి నొదలి, అబ్బితొక్కే గొబ్బిళ్ళనొదిలి,
పాలూపండ్లమ్మే పుల్లమ్మ నొదలి,
చెరువవతల చక్కెర బావినొదలి,
చెట్ల చాటు సూరీడు నొదలి,
సూరీడి వింత సూపులనొదలి,
కట్టెలు మోసే కనకమ్మ నొదలి,
కనకమ్మమ్మే కలే పళ్ళనొదలి,
సందెకాడ వెలిగే సమురు దీపాన్నొదలి,
దీపం ప్రక్కన చాపనొదలి,
అమ్మనొదలి, అయ్య నొదలి,
అందర్నీ, అందరిలోని ఆనందాన్ని వదలి
రమ్మనంగానే నా జంట కోరి,
నా వెంట వచ్చి నా పంట పండించావెందుకని?
నిండు హృదయంతో, నిర్మలమైన మనసుతో ప్రేమను పంచి,
పిల్లల్ని పెంచి నా తృప్తిని పెంచావెందుకని?
సంసారంలో సహవాసంలో, సగభాగానివై, సుమధుర భావానివై,
గీతానివై, నా జీవిత సంగీతానివయ్యావెందుకని?
కష్టనష్టాలకోర్చి నాజీవితమే నీదిగా, నీనిధిగా,
పరమావధిగా పొందావెందుకని?
నా పేరుకో ప్రతిష్ట తెచ్చావెందుకని?
నా శ్వాస - స్పర్శ, నా చూపు - తలపు,
నా భాష - భావం అన్నిటిలో నీవై, నీవే నిజమై,
నిజమైన నా ఊపిరయ్యావెందుకని? - అడ్డగట్ల బాబు

## మధుర కావ్యం

నీ పరిచయం నా అదృష్టం
నీ పలకరింపు అమృత వర్షం
నీ స్పర్శ గంగాజల కలశ స్పర్శ
నీ సమాగమం స్వర్గ తుల్యం

నీ చిరునగవులు విరుల పరిమళాల చిలుకులు
నీవందించిన జీవన సూత్రాలు వేద నిగూఢాలు
నీ స్నేహం నాకో మధుర కావ్యం, సుందర భావహర్మ్యం
నీ ప్రేమ సుధకు జ్ఞాపికలుగా నేనెన్ని వేనవేల
తాజ్ మహల్లు నిర్మింపను?
నీ నిష్కామ పథ జ్ఞాపకాల అనుభవాలను
నేనెన్ని సరస గ్రంథాలుగా రచింపను?
నీ ఆలోచనలే ఉచ్వాస నిశ్వాసాలుగా జీవిస్తూ ఉంటాను.

-- చిట్యాల రవీందర్

**Several people were victimized due to heavy rains and floods in AP.**
**TFAS requests for donations to help the flood victims.**

**Please send your generous donation checks in favor of "TFAS" with a foot note as "for donations to the flood victims" and mail them to our Secretary, "Anand Paluri, 16 St. James Street, Monroe, NJ 08831". Your donations are tax deductible by TAX ID#: 22-2534-166. See www.tfasnj.org for the latest updates.**

**TFAS made arrangements to send the donations to the flood victims. Your timely help is appreciated. Please contact our President Sri Damu Gedala (Ph: 856-577-7112) for details. Thanks. - TFAS Executives**

**Officials in southern India say four days of torrential rains and flash floods have killed more than 130 people. The army sent troops and helicopters into Karnataka state and neighboring Andhra Pradesh to rescue stranded families and deliver emergency food and medical supplies. Hundreds of thousands of people have already been evacuated.**
http://www.tfasnj.org/

**Officials say the rains destroyed thousands of homes. Flooding has also destroyed crops, washed away roads and disrupted communication links. Officials expect the death toll will rise as they reach areas that remain inaccessible. Weather experts say the intense rains stem from a storm in the Bay of Bengal.**